క్లుప్తంగా

ముత్యాలమ్మకు ముక్కంటి సారె



సారె అందజేస్తున్న శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు ముత్యాలమ్మఅమ్మవారి జాతరను పురస్కరించుకుని మంగళవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరపున పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు సారె అందజేశారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

నాయీ బ్రాహ్మణులంతా కృతజ్ఞతలు తెలపాలి



శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా జరిగే మేమంతా సిద్ధం ర్యాలీలో నాయీ బ్రాహ్మణులందరూ పాల్గొని కృతజ్ఞత తెలియజేయాలని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడు ఆవులపాటి శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అరాచకాలు. అవమానాలు అన్నీ ఇన్నీ కావన్నారు. సెక్రటేరియట్‌లో నాయీబ్రాహ్మణులను అంటరానివారిగా మాట్లాడి గుర్తింపు లేకుండా అణగదొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయీబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం జీవో నంబరు 50, ఆలయాల్లో మెంబర్‌గా, జీవో నంబర్ 114, జీవో నంబరు 110 ఇలా ఎన్నో మంచి పనులు చేశారన్నారు. వీటికి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

9న ఆలయంలో పంచాంగ శ్రవణం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సరం(ఉగాది) సందర్భంగా ఈనెల 9వ తేదీన ఆలయ ఆస్థాన సిద్ధాంతి కరణం లక్ష్మీనారాయణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరుగుతుందని ఈవో ఎస్వీ నాగేశ్వరరావు మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటలకు పంచాంగ శ్రవణం ఉంటుందని, 6గంటలకు మేడసాని మోహన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగవు



పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఏర్పేడు: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిపై టీడీపీ మండల నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని కందాడులో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రూ.5 కోట్ల నిధులకు పైగా నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే తమ ప్రాణాలను సైతం లెక్కచేయండా నిత్యావసర సరకులు, కోడిగుడ్లు, సీ విటమిన్ మందులు, చికెన్, మాస్కులు, శానిటైజర్స్ అందించినట్లు చెప్పారు. కరోనా రెండేళ్ల కాలంలో బొజ్జల సుధీర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో తమ స్వంత భవనం నుంచి బయటకు రాలేదని ఎద్దేవా చేశారు. అప్పట్లో ప్రజల బాగోగులు పట్టించుకోకుండా ఎన్నికలకు ముందు ప్రజల వద్దకు వచ్చి చెబుతున్న మాయమాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మండల నాయకులకు లేదని హితవుపలికారు. కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షు డు శివయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నంరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, నా యకులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, పారి నాగరాజు, రాంబత్తెయ్య, లోకనాథరెడ్డి, చెంగల్‌రాయులు, ము నిరత్నం, కమలాకర్‌రెడ్డి, మునిరత్నం నాయుడు, బాబు, రవిచంద్ర, వెంకటేష్ యాదవ్, గంగయ్య యాదవ్, మస్తాన్, గోపీ యాదవ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులపై రాజకీయాలా?

ఇన్నాళ్లూ ఒకటో తేదీనే ఇంటికొచ్చి వలంటీర్లు పింఛన్లు ఇచ్చి వెళ్లేవాళ్లు. ఈనెల నుంచి వలంటీర్లు ఇచ్చేదానికి వీల్లేదంట. చంద్రబాబే దీనికి కారణమని చెబుతున్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు పింఛన్ల కోసం ఎన్ని బాధలు పడినామో!..జగను వచ్చినాక ఆ బాధలన్నీ తీర్చినాడు. వలంటీర్లు ఇంటికే వచ్చి పింఛన్లు ఇస్తాంటే చంద్రబాబుకు ఎందుకో ఇంత కడుపుమంట? ఆయనకు మా ఉసురు తగులుతుంది అని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు శాపనార్థాలు పెడుతున్నారు.



ఐదేళ్లు ఎలాంటి కష్టం తెలియలేదు

నాపేరు మహాలక్ష్మి. దివ్యాంగురాలిని. ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికి వచ్చి ఠంఛనుగా పింఛన్ ఇస్తుంటే ఐదేళ్లుగా ఏ కష్టం తెలియలేదు. ఎన్నికల పేరుతో చంద్రబాబు వలంటీర్లతో పింఛన్ పంపిణీని నిలుపు చేయడం దారుణం. గత టీడీపీ పాలనలో పింఛన్ తీసుకోవాలంటే పంచాయతీ కార్యాలయానికి రోజుల తరబడి వెళ్లాల్సి ఉండేది. వృద్ధులు, వికలాంగులపై చంద్రబాబుకు పగ ఎందుకో? వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అధికారులు ఇంటికి వస్తారని చెప్పారు. ఓటు కోసం అధికారులు రావచ్చు.. పింఛన్ ఇచ్చేందుకు వలంటీర్ రాకూడదా?. ఇదేం అన్యాయం.

–మహాలక్ష్మి, దివ్యాంగురాలు, బీఎన్‌కండ్రిగ

బాబుకు మా ఉసురు తగులుద్ది



నాపేరు సుబ్బమ్మ. మంచానికే పరిమితం. వలంటీరు ఇంటికి వచ్చి ప్రతినెలా పింఛన్ ఇచ్చేవారు. ఈసారి సచివాలయానికి వెళ్లి తెచ్చుకోవాలని చెప్పారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే స్థితిలో లేను. ఐదేళ్లు మాలాంటి వారికి జగన్‌బాబే దిక్కయ్యారు. ఆయన ఇస్తున్న పింఛన్‌కు అడ్డుపడుతున్న వాళ్లు మా ఇళ్లకు వచ్చి ఇస్తారా.. చంద్రబాబు మా ఉసురు తగులుతుంది. వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించారు. అధికారులు ఇంటికి వచ్చి ఓటు వేయించుకుని వెళుతారు, వలంటీర్ మాత్రం ఇంటికి వచ్చి పింఛన్ ఇవ్వకూడదా?

–సుబ్బమ్మ, కంచనపుత్తూరు(బీఎన్‌కండ్రిగ)

వాళ్లకు మా బాధలు ఏం తెలుసు?



నాపేరు శేషమ్మ. పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేయకూడదని ఫిర్యాదు చేసిన వారికి మా కష్టాలు ఏం తెలుసు? నాలుగునెలల కిందట గుండె ఆపరేషన్ చేసుకున్నాను. నాలుగు అడుగులు కూడా వేయలేను. ఇప్పుడు పింఛన్ కోసం పంచాయతీ ఆఫీసు వద్దకు పోవాలంటున్నారు. ఒంటరిగా వెళ్లి క్యూలో నిలబడలేను. వృద్ధులు ఓట్లు వేయాలంటే..అధికారులే ఇంటికి వెళ్లి నమోదు చేసే సదుపాయం కల్పించినప్పుడు..వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తే తప్పేంటి?

–పి.శేషమ్మ, గాంధీపురం,(సత్యవేడు)

ఈ వయసులో ఆఫీసుల చుట్టూ తిరగలేం..



నాపేరు శకుంతలమ్మ(78), మాది నీళ్లతొట్టి కండ్రిగ గ్రామం, నాకు రెండు కళ్లు సరిగా కనిపించవు. ఇంటి నుంచి బయటకు పోలేను. మంచానికే పరిమితం. నా కొడుకు ఉదయం కూలి పనికిపోయి సాయంత్రం వచ్చి కాస్తా గంజి కాసి ఇస్తే తాగి ప్రాణం నెట్టుకొస్తున్నాను. ఇంటికి వచ్చి పింఛను ఇచ్చే అబ్బాయిని నిలపేశారంటా. ఇంటికే వచ్చి ఓటు వేయించుకునే సదుపాయం ఉన్నప్పుడు ఈ వయస్సులో మమ్మల్ని పింఛన్ కోసం తిరగమంటే ఎక్కడకి వెళ్లగలం.

–శకుంతమ్మ, నీళ్లతొట్టి కండ్రిగ(సత్యవేడు)

ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన



ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధంలోని ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఉగాదిలోపు స్లాబ్ పనులు పూర్తి చేసి, గోపురం పనులు చేపట్టాలని కాంట్రాక్టరుకు సూచించారు. పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి కుంభాభిషేకానికి సన్నద్ధం కావాలని ఆలయ అధికారులకు సూచించారు.

భక్తులకు ఇబ్బందులు రాకూడదు



కుంగిన షెడ్డు రాళ్లను పరిశీలిస్తున్న

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు కుంగినట్లు తెలుసుకున్న పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మంగళవారం అక్కడికి చేరుకుని పరిశీలించారు. 24గంటల్లోపు మరమ్మతులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని కాంట్రాక్టర్, ఇంజినీరింగ్‌శాఖ అధికారులను హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

టీడీపీ వైఖరిని నిరసిస్తూ వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా ప్రతిని అందజేస్తున్న సంపత్‌కుమార్

పిచ్చాటూరు: టీడీపీ అండ్‌కో చేస్తున్న వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని నీరువాయి దళితవాడ వలంటీర్ సంపత్ కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను మొదట సచివాలయ కార్యదర్శి పురుషోత్తంకు, అనంతరం ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందించారు. వలంటీర్ల సేవలపై టీడీపీ చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు ఈ సందర్భంగా సంపత్‌కుమార్ తెలిపారు. యువతను వలంటీర్లుగా గౌరవ పోస్టులో నియమిస్తే టీడీపీ నాయకులు విషం కక్కడం అన్యాయమన్నారు. 2024లో మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. జగనన్న విజయం కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో..

రేణిగుంట: మండలంలోని విప్పమానుపట్టెడ గ్రామ వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం సచివాలయానికి చేరుకుని రాజీనామా పత్రాలను అందించారు. టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఇటీవల వలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చుతూ తమను అవమానపరిచారని వారు గుర్తు చేశారు. తామంతా మూకుమ్మడిగా రాజీనామా చేసి శ్రీకాళహస్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దెల గురుమూర్తి గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

శ్రీకాళహస్తి మండలంలో.. శ్రీకాళహస్తి మండలం నారాయణపురం సచివాలయ పరిధిలోని గ్రామ వలంటీర్లంతా మంగళవారం రాజీనామా చేశారు.





రాజీనామా ప్రతిని అందజేస్తున్న నారాయణపురం, విప్పమానుపట్టెడ వలంటీర్లు

పంటలు అడవి పందుల పాలు



ధ్వంసమైన పంటను చూపుతున్న రైతు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కుక్కంబాకం గ్రామంలో పంటలపై అడవిపందులు దాడులు చేస్తూ నష్టం కలిగిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అటవీ ప్రాంతానికి అనుకుని 165 ఎకరాల భూములున్నాయి. ఈ భూముల్లో అడవిపందులు రాత్రి ళ్లు పంటలపై దాడులు చేస్తున్నాయి. పంటలు చేతికి అందే సమయంలో పందులు దాడులు చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఏటా పందుల బెడదతో ఉంటుండడంతో కొందరు రైతులు పంటల సాగు మానుకున్నారు. పంటలు వేసిన రైతులు పందుల దాడికి భయపడి రాత్రిళ్లు పొలాల వద్దకు వెళ్లలేకపోతున్నారు. సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చామని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిపాయి భరోసా అందజేత



సరుకులను అందజేస్తున్న ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి: మండలంలోని బీవీపురం, గొల్లపల్లెలో రెండు కుటుంబాలకు మంగళవారం సిపాయి భరోసా అందింది. బీవీపురం సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. గొల్లపల్లెలో రమణమ్మ ఇటీవల మృతి చెందింది. వారి కుటుంబ నేపథ్యం తెలుసుకుని ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రమణ్యం ఆయా గ్రామాలకు వెళ్లి సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడే నిత్యావసరస సరుకులను అందజేశారు.

హోమ్‌గార్డ్ యాకూబ్ మృతి



యాకూబ్ (ఫైల్)

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న హోమ్‌గార్డ్ యాకూబ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో వరదయ్యపాళెం మండలం పాండూరు పంచాయతీలోని వెంగారెడ్డికండ్రిగలో విషాదం అలుముకుంది. మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.

ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయాలి



కాన్ఫరెన్స్‌లో మండల నోడల్ అధికారులు

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని శిక్షణ అధికారి(రిటైర్డ్ అడిషినల్ జాయింట్ కలెక్టర్) చంద్రమౌళి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై మంగళవారం జిల్లా నోడల్ అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల నోడల్ అధికారులు 16 మంది పాల్గొన్నారు. జిల్లా నోడల్ అధికారులు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి సిబ్బందిని కేటాయించాలన్నారు. ఈవీఎంల పంపిణీ, స్ట్రాంగ్ రూమ్‌ల్లో తగిన ఏర్పాటు చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు, ఏఆర్‌ఓ కె.రామాంజనేయులు ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి, కె.నరసింహులు, హుసేన్ సాహెబ్, ఆలీఖాన్, ఎంఈఓ ఉష, డి.రవిచంద్రబాబు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని స్టేట్ బ్యాంక్ వద్ద యోగా గురువు సురేష్‌నాయుడు మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండవేడిమిని తట్టుకోవాలంటే నీటిని ఎక్కువ తాగాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు వేసవి జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

పల్లంపేటలో..

ఏర్పేడు: పల్లంపేటలో మంగళవారం సర్పంచ్ గోపాలయ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకులు బత్తెయ్య, శ్రీనివాసులు, వెంకటాద్రి పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఈనెల నాలుగో తేదీన మేము సిద్ధం బస్సుయాత్రలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చేయనున్నా సంక్షేమ ప్రదాత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుదామని పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట నుంచి ఈనెల 4వ తేదీ ఉదయం మేము సిద్ధం బస్సుయాత్ర చేస్తూ శ్రీకాళహస్తి మీదుగా నాయుడుపేటకు ముఖ్యమంత్రి జగనన్న వెళ్లనున్నారని తెలిపారు. శ్రీకాళహస్తిలో జగనన్నకు పార్టీశ్రేణులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలకాలని కోరారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల వారీగా పెద్దఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రోడ్‌షో గురువారం ఉదయం 9గంటలకు రేణిగుంట, గురవరాజుపల్లె వద్ద ఉన్న ఎఫ్‌సీఐ గోడౌన్ నుంచి ప్రారంభమై ఏర్పేడు జంక్షన్, మిట్టకండ్రిగ జంక్షన్, ఎపీసీడ్స్ కూడలి వరకు జరుగుతుందన్నారు. అనంతరం తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం వద్ద లారీడ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో జరిగే సమావేశంలో సీఎం పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకులు లోకేష్ యాదవ్, గోరా, ఫతాన్ ఫరీద్, పసల సుమతి, చింతామణి పాండు, శీను, దాస్, ఆర్కాడు శంకర్ నంద, హరినాయుడు, మునిరెడ్డి, పాలమంగళం రవి, ఫజల్, యానాదయ్య, గాదిపాకుల కిరణ్, లత, రుషేంద్రమణి, సాగిరాబీ, షర్మిలతాగూర్, ధనలక్ష్మమ్మ, లత, మునిలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రకు తరలిరావాలి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సత్యవేడు అభ్యర్థి రాజేష్

నాగలాపురం: ఈనెల 4వ తేది గురువారం నాయుడు పేటలో జరగనున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు వేలాదిమంది తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, సర్పంచ్ చిన్నదొరై సుధా, సచివాలయ కన్వీనర్ దేశప్పన్, ముత్తు స్కూల్ చైర్మన్ దేశన్, పల్లికొండేశ్వర స్వామి ట్రస్టు సభ్యుడు ఆనందయ్య, నాయకులు రాజమణి, వినోద్, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శరణు తల్లీ.. నల్లగంగమ్మ



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

శ్రీకాళహస్తి పట్టణం విశ్వబ్రాహ్మణవీధిలో వెలసి ఉన్న శ్రీనల్లగంగమ్మ జాతర మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 9గంటలకు అమ్మవారికి అభిషేకం జరిగింది. మధ్యాహ్నం 12గంటలకు పంచ హారతులతో కొలిచారు. సాయంత్రం 5 గంటలకు అమ్మవారి ఊరేగింపు, రాత్రి 7.30 గంటలకు కుంభం కుంభం కార్యక్రమాలు నయనానందకరంగా జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. –శ్రీకాళహస్తి



ఆలయం వద్ద విద్యుద్దీపాలంకరణలు

రక్తహీనత నివారణే లక్ష్యం



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

శ్రీకాళహస్తి: చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతను నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ డీపీఎంవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మేలచ్చూరు సచివాలయాన్ని డీపీఎంవో శ్రీనివాసులు, జిల్లా గణాంక శాఖాధికారి నరేంద్రకుమార్, డీపీహెచ్‌ఎం బేబీ రాణి, డీపీవో ప్రకాశం సందర్శించారు. వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో రక్తహీనతను తగ్గించేందుకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేస్తోందని తెలిపారు. వాటిని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సొరకాయలకు ప్రముఖుల పరామర్శ



చెంగమ్మకు నివాళులర్పిస్తున్న ఎంపీ గురుమూర్తి, రాజేష్

నారాయణవనం: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సొరకాయలును మంగళవారం ఎంపీ గురుమూర్తి, వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. అనారోగ్యంతో సొరకాయలు తల్లి చెంగమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. సమాచారం అందుకున్న గురుమూర్తి, రాజేష్ మంగళవారం ఉదయం మండలంలోని తిరువట్యం దళితవాడ కు విచ్చేసి చెంగమ్మ మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. సొరకాయలు కుటుంబాన్ని పరామర్శించారు.

కార్యకర్తల కుటుంబాలకు భరోసా

అలాగే గోవిందప్పనాయుడు కండ్రిగ, చిత్తూరు కండ్రిగలో మృతి చెందిన పార్టీ కార్యకర్తలు వేణు, బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులను కూడా ఎంపీ గురుమూర్తి, రాజేష్ పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీరేంద్ర, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు హేమమ్మ, శివశంకర్, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, కై లాసకోన ఆలయ చైర్మన్ సుబ్రమణ్యం, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.